# మోసము : దగా

'అదుగో. ఆ పచ్చరంగు కారులో ఎక్కుతున్నారు చూడు. అతను తెలుసా నీకు?' అని అడిగాడు కరుణాకరు.

'ఊహూ. ఎవరు?'

'శ్రీ 420'

'అంటే'

'420 అంటే తెలీదా?'

'తెలియదు. చెంపక చెప్పు.'

'ఓహో! చాలా వెనకబడివున్నావు నువ్వు. అతను గొప్ప మోసగాడు; దగాకోరు. అందరూ అతన్ని 420 అంటారు.

'అలాగా! మోసం ఎలా చేస్తాడు?'

'నమ్మించి మోసంచేస్తాడు సినిమాలలో ఛాన్సు యిప్పిస్తానని. ఉద్యోగాలు యిప్పిస్తానని, విదేశాలకు పంపిస్తానని- మాయమాటలు చెప్పి అందరిదగ్గర డబ్బు వసూలు చేసుకుంటాడు. మళ్ళీ అయిపు, అనవాలు వుండదు. దొరికినా యివన్నీ పైకి అనుకోవలసిన సంగతులు కావుగదా!

'సరే. 420 అనేపేరు ఎందుకు వచ్చింది?'

'ఏమోనాకు తెలీదు. అందరూ అంటారు అలా.'

—పోనీ, మీకయినా తెలుసునా?- యిటువంటి వ్యక్తులను 420 అని ఎందుకు పిలుస్తారో?

భారత శిక్షాస్మృతిలో 420 సెక్షన్ యిట్టి దగాకోర్లకు, మోసగాళ్ళకు విధించ గల శిక్షను గురించి ప్రస్తావిస్తుంది. అందుకని కోడ్ నెంబర్లగా మోసగాళ్ళకు '420'అని సాంకేతిక నామం రూఢి అయింది అంతే.

అసలు మోసం అంటే యేమిటి?

మీ దగ్గరవున్న డబ్బునో, ఆస్తినో యేదో మాయమాటలు చెప్పి, ఆశలు చూపించి, నమ్మకంగా కబుర్లుచెప్పి- అపహరించడం' 'మోసం' అనిపించు కుంటుంది. నిజాన్ని దాచి లేక అబద్ధం చెప్పి యితరులను మోసంచేయడంనేరం.

'నేను పలానా ఆఫీసులో మేనేజరుగావున్నాను. మీదగ్గర వలాన వస్తువులు కావాలి. బిల్లు (క్రెడిట్) వ్రాసి నాకు యివ్వండి. మధ్యాహ్నం రెండు గంటలకు మీ మనిషిని పంపండి. చెక్కుయిస్తాను. అంటాడు. ఒకవ్యక్తి- పెద్ద దుకాణం దగ్గరనిలబడి దుకాణదారు నిజమనుకొని సరుకు యిస్తాడు క్రెడిట్ బిల్లుతోసహా. తీరా రెండుగంటలకు మనిషి చెక్కకోసం పంపితే- అసలు ఆ అడ్రసులో అటువంటి ఆఫీసు వుండదు. ఒకవేళ ఉన్నా ఆ ఆఫీసులో మేనేజరు అనే ఆసామియే వుండదు. అథవా వున్నా ఆ మేనేజరు ఉదయం

వచ్చిన మనిషికాదు ఇదీ మోసంఅంటే 'ఇది చూడండి సోనీ కాసెట్ డెక్' అంటాడు పైలేబుల్ చూపుతూ కొంతైరూపాయలుయిచ్చి రెండు డెక్కులు కొనుక్కు వెళతాడు-తీరా యింటికి వెళ్ళాక 'సోనీ' పేరు పైకివేంవట్టేసి కింద 'మొనాక్' లేబుల్ కనిపించింది. మోనాక్ డెక్కు ఒక్కటి యిరవై ఐదు రూపాయలకే దొరుకుతుంది ఇదీ మోసమే!

'ఈ వజ్రాలు తాకట్టు పెట్టుకుని ప్రస్తుతం ఒక వెయ్యి రూపాయలు యివ్వండి' అంటాడు సేట్ రాంలాల్ ఇవి వజ్రాలు కావనీ, గాజుపూసలనీ అతనికి తెలుసు వజ్రాల వర్తకుడు గనుక యెవ్వెరివారో యివి వజ్రాలేఅనుకుని వెయ్యి రూపాయలు యిస్తాడు. ఇదో రకం మోసం కాని అవి నిజంగా వజ్రాలేనని రాంలాల్ ఆ క్షణంలో నమ్ముతున్నట్టయితే - యిది అతని మోసంకాదు ఇంకెవరో అతన్ని కూడా మోసంలో ముంచారన్నమాట.

'లక్ష్మీటాకీస్ పక్కనవున్న కాలీ స్థలంనాదే. అర్జంటుగా డబ్బు అవసరం వచ్చింది. పదివేలు యివ్వండి ఖరీదు పత్రం రాసుకుందాం' అంటాడు ఒక పెద్దమనిషి- కాస్త ముఖపరిచయం వున్న మరో ఆసామితో. డబ్బు పట్టుకెళతాడు. నిజానికి ఆ కాలీ స్థలం అతనిది కాదు. అతను మోసగాడు!

'అదుగో-అక్కడ కాఫీ తాగుతున్నాడు చూడండి అతనే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసరు. నాకు బాగా పరిచయం. మీకు ఉపకారం చెయ్యమని అర్జంటుగా వంద రూపాయలుయివ్వండి' అని ఓ అర్భకుడిదగ్గర వంద తీసుకు వెళ్ళి-ఆ ఆఫీసరు సరసనే కూర్చుని కాఫీతాగి బయటికి వెళ్ళిపోతాడు గోపాలరావు. నిజానికి ముందు అక్కడ కూర్చుని కాఫీతాగుతున్న ఆసామీ ఆఫీసరు కాదు. పాడూ కాదు. గోపాలరావు మీతో యేం మాట్లాడుతున్నాడో కూడా అతనికి తెలియదు. నిజానికి గోపాలరావుతో అతనికి అంత పరిచయంకూడాలేదు. అయినా అతను ఆ సమయానికి అతన్ని ఉపయోగించుకున్నాడు అంతే గోపాలరావు మోసగాడు. అవతల మనిషికి యేదో నష్టం కలిగించడం, తద్వారా తను కొంత లబ్ధి పొందడం...యిటువంటి లక్షణాలు వుంటే ఆ కార్యకలాపం మోస కృత్యం కిందికి వస్తుంది. ఎవరో కుర్రాడు అకస్మాత్తుగా మా యింటికివచ్చి తలుపు తట్టి ఫలాన రామారావుగారు మీ దగ్గర ...పుస్తకం పట్టుకురమ్మన్నారు సాయంత్రం పంపిస్తా నన్నారు. మళ్ళీ అంటారు. రామారావు మీకుతెలుసు. పుస్తకం పంపించకపోతే యేమయినా అనుకుంటాడు అలా పుస్తకాలు తీసుకు వెళ్ళటం అతనికి మీకు అలవాటువుంది లోగడ అందుకని మీరు పుస్తకం యిచ్చి పంపిస్తారు.

అయితే ఆ పిల్లవాడు రామారావు పంపినవాడు కాదు. సాయంత్రం రామారావు మిమ్మల్ని కలిసినపుడు తను అసలు ఆ పుస్తకం కావాలనుకోలేదనీ ఏ పిల్లవాడినీ దానికోసం మీ

(మిగతా 80 వ పేజీలో)

చేరింది. ఫ్లారెన్సులో గొప్ప వైద్యుల చేత చికిత్స ఇవ్వబడింది. కాని ఆమె స్థితి మెరుగుకాలేదు. భర్త చేతిలో పండుకొని ఆమె జూన్ 29, 1860న ప్రాణాలు వదిలింది. ఫ్లారెన్సులోనే ఆమె సమాధి చేయబడింది

ఎలిజబెత్ మరణం బ్రౌనింగును క్రుంగదీసింది. అయినా ధైర్యం తెచ్చుకొని తన కలం (పెన్)కోసం, కవిత్వం కోసం జీవించసాగాడు 'ఐ వాజ్ ఎవర్ ఫైటర్' (నేనెప్పుడూ పోరాడుతూనే వుండే వీరుడినే) అని చాటాడు. తర్వాత ఎన్నో కావ్యాలు వ్రాశాడు. కీర్తిని దిగంతం దాకా వ్యాపింప చేసుకొన్నాడు. క్రీ.శ 1887 డిసెంబరు 12న మరణించాడు. ఫ్లారెన్సులో తనభార్య సమాధి ప్రక్కనే తన్ను సమాధిచేయమని చివరికోరిక వెల్లడించాడు. కాని ఫ్లారెన్సులోని సమాధిస్థలం మూతపడి వున్నందున లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ ఎబ్బేలో మహాకవి ఛాసర్ సమాధికి ఎదురుగా బ్రౌనింగు సమాధి చేయబడ్డాడు.

బ్రౌనింగు-ఎలిజబెత్ ప్రేమ లేఖలు ఇంగ్లీషు సాహిత్యంలో వాడని, వాసన వెదజల్లే పారిజాతాలు. వారిద్దరు ప్రేమ మూర్తులు. ••



"ఆడవాళ్ళకి సమాన హక్కులుండాలని అంటే మాత్రం ముక్కు పొడుంలో కూడానా..."

## మోసము : దగా

(32వ పేజీ తరువాయి)

యింటికి పంపలేదనీ తెలిసాడు ఆ కుర్రవాడు మోసగాడు. అంతకంటే మరేంకాదు.

మోసంనుంచి, దగానుండి ప్రతి మనిషి తనను తాను రక్షించుకోవాలి. ఎందుకంటే మోసగాళ్ళు దగాకోర్లు మళ్ళీ చిక్కరు. ఆ కార్యం చేసిన వెంటనే అక్కడనుంచి దూరంగా వెళ్ళిపోతారు. వాళ్ళ ముఖాలుపేరు మరిచిపోయేంతవరకు మళ్ళీ మీ ముందుకు రారు. వాళ్ళను పట్టుకో గలగడం, శిక్షవేయించడం నూటికి ఒకపాళ్లే సాధనం! అందుచేతనే ఎవరయినా మాయదారి ఆశచూపి పైకం, విలువయిన వస్తువులు యిమ్మని కోరినప్పుడు ఆలోచించి మరీ ప్రవర్తించాలి మనం. గుడ్డిగా అమాయకంగా మోసగాళ్ళ వలలో చిక్కుకోగూడదు ••